తాగునీటి సరఫరాలో అలసత్వం వహించొద్దు

- డీపీఓ మురళి

త్రిపురారంలో మంచినీటి ట్యాంకును పరిశీలిస్తున్న డీపీఓ మురళి

త్రిపురారం, ఏప్రిల్ 11: ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని డీపీఓ కె.మురళి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాగునీటి ట్యాంక్‌లను గురువారం ఆయన పరిశీలించారు. నీరు ఎక్కడ వృతాగా పోకుండా చూసుకోవాలని, అలాగే ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో నీటి ఎద్దడి వస్తున్నందున ఆయా గ్రామాల్లో ఉన్న బోర్ల ద్వారా, మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందేలా చూడాలని, ఎలాంటి అలసత్వం వహించినా ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది, మండల అధికారులను ఉపేక్షించేది లేదని అన్నారు. అనంతరం త్రిపురారం పంచాయతీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీఓ కోడిరెక్క రాజేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణం తీసిన అతివేగం

- సూర్యాపేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- చెట్టును ఢీ కొట్టిన కారు
- ఇద్దరు యువకుల మృతి

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 11 : అతి వేగం ఇద్దరి యువకుల ప్రాణాలు బలి తీసుకున్నది. మితిమీరిన వేగంతో కారు చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు యువకుల్లో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అందరు చిన్ననాటి స్నేహితులు. వేసవి సెలవులు కావడంతో ఓ కారును అద్దెకు తీసుకుని కేతేపల్లి మండల కేంద్రం నుంచి సూర్యాపేటకు వచ్చారు. తిరిగి సూర్యాపేట నుంచి కేతేపల్లికి వెళ్తుండగా సూర్యాపేట పట్టణ పరిధిలోని రాయిన్‌గూడెం గ్రామ సమీపంలో హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో జటంగి సాయి (17), అంతటి నవీన్ (20) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న మారగోని మహేశ్, గణేశ్, శివకు స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.

కేతేపల్లిలో విషాద ఛాయలు

కేతేపల్లి, : సూర్యాపేట మం డలం రాయినిగూడెం గ్రామ శివారులో 65 వ నంబర్ జాతీయ రహదారిపై గురువారం జరిగిన కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. మండలకేంద్రానికి చెందిన 6 గురు యువకులు తమ పనుల నిమిత్తం కారులో గురువారం ఉదయం సూర్యాపేటకు వెళ్లి పనులు ముగించుకొని స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు.ఈ క్రమంలో రాయినిగూడెం వద్దకు రాగానే కారు అదుపుతప్పి చెట్టును బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో జటంగి సాయి, నవీన్ అక్కకక్కడే మృతి చెందారు. మిగిలిన నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యా యి. వీరిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్ర భుత్వ దవాఖానకు తరలించారు. రోజు కండ్ల ముందు తిరుగుతూ కనిపించే వారు తమ పక్కన లేక పోవడాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.అనంతరం ఆసుపత్రికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కాగా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వీరేశం ఆర్థిక సాయం అందజేశారు.

'పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలి'

హాలియాలో రైతుజెండా ఆవిష్కరిస్తున్న జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు నాగిరెడ్డి

హాలియా, ఏప్రిల్ 11 : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కూన్‌రెడ్డి నాగిరెడ్డి పిలుపునిచ్చారు.ఆలిండియా కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం గురువారం హాలియాలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 1936లో ఏర్పడిన కిసాన్ సభ ఒకవైపు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి, మరోవైపు దేశంలో ఉన్న జమీందార్, జాగీర్దార్ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశంలో కలిసివచ్చే రైతు సంఘాలను కలుపుకోని వెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు ధనమ్మ, పోదిల వెంకన్న, రాంరెడ్డి పాల్గొన్నారు..

కారు ఢీకొని వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 11 : నార్కట్‌పల్లి గ్రామ శివారులోని రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన మహమ్మద్ సాజిద్ బొలేరోలో చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్నాడు. మార్గమధ్యలో నార్కట్‌పల్లి శివారులోని దుర్గా హోటల్ వద్ద వాహనం ఆపి రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు వెళ్తున్న కారు వేగంగా నడుపుతూ సాజిద్(35)ను బలంగా ఢీ కొట్టాడు.

ఈ ప్రమాదంలో ఆయనకు బలమైన గాయాలతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. సాజిద్ వెంట పనిచేస్తున్న ఆయన గ్రామానికి చెందిన హేమ్‌సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తన్నట్లు ఎస్ఐ తెలిపారు.

నిప్పంటుకొని గడ్డివాము దగ్ధం

మిర్యాలగూడ రూరల్ , ఏప్రిల్ 11 : మండలంలోని గోపసముద్రం తండాకు చెందిన అజ్మీరా బాబునాయక్ నిల్వ చేసిన గడ్డి వాము ప్రమాద శాత్తు కాలిపోయింది. బర్రెల గ్రాసం కోసం రూ.లక్ష విలువ చేసే గడ్డిని రైతుల వద్ద కొనుగోలు చేసి నిల్వ చేశాడు. ప్రమాదవశాత్తు గడ్డికి నిప్పంటుకొని మం టలు లేశాయి. ఇరుగు పొరుగు వారు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చిన సిబ్బంది వచ్చి మంటలార్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకు ండా పోయింది. అప్పటికే గడ్డి పూర్తిగా తగులబడింది. కారణం తెలియరాలేదు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గాహ్, మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- నల్లగొండలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఎంపీ అభ్యర్థులు కంచర్ల కృష్ణారెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డి

దేవరకొండలో ముస్లిం మతపెద్దలతో ఎమ్మెల్యే బాలూనాయక్

రామగిరి, ఏప్రిల్ 11: పవిత్ర రంజాన్‌ను (ఈద్-ఉల్- ఫిత్ర్)ను ముస్లింలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామునే లేచి కొత్త బట్టలు ధరించి మసీదులు, ఈద్గాలకు వెళ్లి సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నల్లగొండలోని మునుగోడు రోడ్డులోని ఈద్గా వద్ద వేడుకల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ముస్లిం మత గురువు మౌలానా ఏహాసానోద్దీన్ దివ్య ఖురాన్ బోధనలతోపాటు ప్రవక్త బోధించిన సూక్తులను వినిపించి ప్రార్థనలు చేయించారు. ఏఎస్పీ రాములు నాయక్, డీఎస్పీ శివరాంరెడ్డి ప్రత్యేక్ష పర్యవేక్షణలో భారీ పోలీస్ బందోబస్తును నిర్వహించారు.

ఈద్గాలో 60వేల మంది ప్రార్థనలు చేసేలా అభివృద్ధి చేస్తా

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ మునుగోడు రోడ్డులో గల ఈద్గాహ్‌లో 50 నుంచి 60వేల మంది ముస్లింలు ఒకే సారి ప్రార్థనలు చేసేలా అభివృద్ధి చేసి అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. 20 ఏండ్ల క్రితమే ఈద్గాను విస్తరణ చేసి ముస్లింలు పండుగల సందర్భంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేలా వసతులు కల్పించామన్నారు. అలాగే ముస్లిం విద్యార్థినులు(బాలికలు) చదువుకునే అవకాశాల కల్పించడంతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్స్ కల్పిస్తామన్నారు.

ముస్లింల సంక్షేమానికి కృషి చేసింది బీఆర్ఎస్సే

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

రాష్ట్ర ముస్లింల సంక్షేమానికి కృషి చేసింది బీఆర్ఎస్సే అని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు.నల్లగొండలోని ఈద్గా వద్ద వారు మాట్లాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే. ఆ దిశగా వారి అభ్యున్నతికై రూ. కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించి అభివృద్ధి చేసింది. ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ఎలాంటి రంజాన్ తోఫా కాని, దావత్ ఏ ఇఫ్తార్ కాని ఇవ్వలేని వచ్చే ఏడాదైనా కొనసాగించి వారిలో మనో ధైర్యం నింపాలన్నారు. అల్లా దయతో సుఖశాంతులతో ఉండాలని కోరారు.

- మిర్యాలగూడ : స్థానిక బంగారుగడ్డ ఖబరస్థాన్, అవంతీపురం ఈద్గా వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లను అందచేశారు. కార్యక్రమంలో ముఫ్తీ వలీయుల్లా, అహ్మద్‌చావుష్, మూగ్దూం మౌ లానా, ముఫ్తీ రియాజ్, ముఫ్తి ఇమ్రాన్, ముఫ్తి ఉమర్, హఫీజ్, అతికుల్ రెహమాన్, గాయం ఉపేందర్‌రెడ్డి, స్కైలాబ్‌నాయక్, వేణుగోపాల్‌రెడ్డి, చిరుమర్తి కృష్ణయ్య పాల్గొన్నారు.
- చందంపేట(దేవరకొండ): దేవరకొండలోని ఈద్గా వద్ద ముస్లింలు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, వడ్త్య దేవేందర్ ఉన్నారు.
- నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలకు ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరినొకరు ఆలయ్ బలయ్ చేసి రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చామల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.
- నందికొండ : నందికొండలోని పైలాన్‌కాలనీ ఈద్గాలో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నకిరేకల్ : ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ మునుగోడు రోడ్డులోని ఈద్గాహ్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


మిర్యాలగూడ, నందికొండలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు బీఎల్ఆర్, జయవీర్‌రెడ్డి


తిప్పర్తిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న స్థానిక నాయకులు

కొండమల్లేపల్లి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మిర్యాలగూడ : బంగారుగడ్డ ఖబరస్తాన్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

రైతాంగ సాయుధ పోరాటం నేటికీ స్ఫూర్తి దాయకం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

ఆల్ ఇండియా కిసాన్ సంఘం జెండాను ఎగురవేసి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 11: స్వాతంత్ర్యానికి ముందు జరిగిన రైతాంగ సాయుధ పోరాటం నేటికి స్ఫూర్తిదాయకమనిఆల్ ఇండియా కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సంఘ్ రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిపారన్నారు. కేంద్రంలో బీజేపీని ఓడించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేశ్, నాయకులు రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, గోవిందరెడ్డి, చౌగాని వెంకన్న, కోటిరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 11 :మండల కేంద్రంలోని చౌరస్తాలో ఏర్పాటు చలివేంద్రాన్ని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ గురువారం ప్రారంభించారు. బాటసారులకు మజ్జిగాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు ముందుకు రావాలని సూచించారు.

కోలాట బృందానికి ఆర్థిక సాయం

త్రిపురారం, ఏప్రిల్ 11: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో సిద్ధివినాయక కోలాటం, భజన మండలి సభ్యులకు గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి రూ.10వేలు అందచేశారు. అనంతరం గ్రామంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్ రెడ్డి, జనార్దన్ కలగాని చంద్రశేఖర్, కొప్పుల సోమయ్య, శ్రీధర్‌రెడ్డి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పథకంలో 1894 సర్క్యులర్‌ను అమలు చేయాలి'

చిట్యాల, ఏప్రిల్ 11 : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సర్క్యులర్ 1894ను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య డిమాండ్ చేశారు. మండలంలోని పేరెపల్లిలో గురువారం ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. సర్క్యులర్ 1894 ప్రకారం కూలీలకు రోజుకు రెండు లీటర్ల మంచినీటి కోసం రూ. 2.50లను ఇచ్చేలా ఉందని కాని ఎక్కడ అమలు కావడం లేదన్నారు. వేసవి అలవెన్స్ కింద 30శాతం వేతనం అదనంగా ఇవ్వాలని, కూలీలకు ఉచిత వైద్యం, చనిపోయిన కూలీలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, మెట్టు పరమేశ్, అరూరి నర్సింహ, అంతటి యాదయ్య, అంతటి నర్సింహ, వెంగలి రేణుక పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా, ఏప్రిల్ 11: హాలియాలోని సాయిప్రతాప్‌నగర్‌లో శుక్రవారం ఉదయం 8 నుంచి 10 గంటలకు ఎల్‌టీ లైన్ మరమ్మతు కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ బాలునాయక్ గురువారం ఒక ప్రకటనలోతెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోదారులు సహకరించాలని కోరారు.

స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నల్లగొండలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నల్లగొండలో రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గడియారం సెంటర్‌లో పూలే విగ్రహానికి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి తరానికి పూలే స్ఫూర్తి ప్రదాత అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మ య్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేశ్ , గుమ్మల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

- నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమాన్యు శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాయకులు మారగోని గణేశ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రావు, యుగేంధర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.
- కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, టి.పూర్ణచందర్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభాకర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వి.రమేశ్, హౌసింగ్ పీడీ ,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, ల్యాండ్ రికార్డులు ఏడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.
- బీసీ కుల సంఘాల ఐక్య వేదిక, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా అధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలోనాయకులు పాలకూరి రవి గౌడ్, చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ కర్నాటి యాదగిరి, చెరుకు మల్లికార్జున్ గౌడ్‌పాల్గొన్నారు.
- మిర్యాలగూడ : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సాగర్‌రోడ్డులో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాయం ఉపేందర్‌రెడ్డి, ధీరావత్ స్కైలాబ్‌నాయక్, కాకునూరి బసవయ్యగౌడ్, తిరుమలగిరి అశోక్,పాల్గొన్నారు.
- చందంపేట(దేవరకొండ): నేటి తరానికి జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తిదాయకమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. దేవరకొండ బస్టాండ్ వద్ద పూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, వేణుధర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, సిరాజ్‌ఖాన్ పాల్గొన్నారు.
- కట్టంగూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీపీ జెల్లాము త్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ చిం తమల్ల చలపతి, ఏపీఓ కడెం రాంమోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- నార్కట్‌పల్లి : మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, రాధారపు భిక్షపతి, ఐత రాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.
- శాలిగౌరారం : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఎంపీడీఓ లక్ష్మయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరిటెండెంట్ సుందరయ్య, ఈసీ వెంకటాచారి, రాయుడు, బుడిగె శ్రీనివాస్ పాల్గొన్నారు.
- మాడ్గులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ తిరుమలస్వామి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- నాంపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాంపల్లి చంద్రమౌళి, పల్లెటి వినోద్ కుమార్, గాదెపాక రమేశ్, ఊరుపక్క వెంకటయ్య, మన్నాల మల్లయ్య, సత్తయ్య, రాములు పాల్గొన్నారు.
- నిడమనూరు: మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలె డేవిడ్, కందుకూరి కోటేశ్, కొమాండ్ల గుర్వయ్య, బొజ్జ పుల్లయ్య, జన్నపాల రమేశ్, మంద తిరుపతయ్య, వింజమూరి శివ, నాగయ్య పాల్గొన్నారు.

నల్లగొండ బైపాస్ రోడ్డులో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నాంపల్లి : పూలే ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నిడమనూరు: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నల్లగొండలో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పాలకూరి రవి గౌడ్